విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 22, ఫిబ్రవరి 2023

రథోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని ఈనెల 24వ తేదీ న శుక్రవారం నాడు పాల్తూరు గ్రామంలో పాల్తూరు సుంకలాపార్వతీదేవి రథోత్సవ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై. శివరామ్ రెడ్డి, విడపనకల్లు మాజీ ఎంపిపి రమణరెడ్డి ని, పాల్తూరు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్సీపీ సిపి నాయకులు ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సిపి నాయకులు మాలింగా, ఉప సర్పంచ్ సుంకన్న, మాజీ ఎంపిటిసి ఓబులేసు, షబ్బీర్, డీలర్ రామకృష్ణ, అగ్గి మారయ్య, శ్రీనివాసులు, పుర్రన్న తదితరులు పాల్గొన్నారు.. (అనంతపురం జిల్లా)

గెలుపోటములు సహజం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ‌తాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి క్రీడల్లో బాగా రాణించాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు క్రీడాకారులకు సూచించారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎణ్ణేరంగనాథస్వామి ఉత్సవాల్లో భాగంగా రెండు రోజుల నుండి మండల స్థాయి వాలీబాల్ పోటీలు హెూరా హెూరిగా సాగాయి. అందులో గ్రామానికి చెందిన వాలీబాల్ జట్టు, గోవిందవాడ జట్టు మొదటి బహుమతి 5,000 రూపాయలు గెలుచుకోగా, రెండో బహుమతి దుర్గ పొన్నూరు జట్టు 3,000 రూపాయలు గెలుచుకున్నాయి. వాలీబాల్ పోటీలకు బహుమతుల దాత తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ ఆర్థిక సహాయం ను మాజీ మంత్రి కాలువ చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు అందజేశారు. టీడీపీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కాంతారావు, తాలూకా రైతు సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ సింగల్ విండో అద్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి తిమ్మరాజు, కొత్తపల్లి మహేంద్ర, మాజీ సర్పంచులు దేవేంద్రప్ప, కేసప్ప, ఆనంద్, బంగీ లోకేష్, సొంటి వన్నూరు స్వామి, చెవులు వన్నూరు స్వామి, సొంటి వన్నెష్, మహాదేవ, పయ్యావుల మోహన్, ధనంజయ, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు

క్యాంపస్ డ్రైవ్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- జెఎన్‌టి యు ఏ: జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల (అనంతపురం) ఈ ఈ ఈ విభాగంలో మంగళవారం మేధా సర్వో డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నియామకాల్లో ఆన్లైన్ పరీక్షలు 109 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభావంతులకు ఇంటర్వ్యూలను నిర్వహించిన అనంతరం నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జే.శ్రీనివాసులు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. సుజాత , యూనివర్సిటీ ప్రాంగణ నియామకాల అధికారి ఆచార్య వి. సుమలత పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

అక్షరాన్ని బతికిద్దాం... అమ్మభాషను కాపాడుకుందాం

విశాలాంధ్ర-గుంతకల్లు : అక్షరాన్ని బ్రతికిద్దాం అమ్మభాషను కాపాడుకుందామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.గంగరాజు అన్నారు.మంగళవారం డా॥సరోజిని నాయుడు బాలికల ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిలుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.గంగరాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. భాష పరిరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన బెంగాలీ యువకులు గుర్తుగా అంతర్జాతీయ భాష దినోత్సవ కార్యక్రమము నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.అయితే మన మాతృభాష తెలుగు బోధన భాషగా కాకుండా ఒక్క అంశానికి పరిమితం కావడం వల్లన తెలుగు భాషను తెలుగు అక్షరాలును మరిచిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. విద్యార్థులు అందరూ తెలుగు దినపత్రికలు.పుస్తకాలు. కథలు చదవలన్నారు.అనంతరం అంతర్జాతీయ భాషాదినోత్సవని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన పోటీలలోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బి. యల్ .జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: వైసీపీ గెలుపే లక్ష్యంగా గృహ సారథులు పనిచేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బైపాస్ సమీపంలో ఉన్న దేవాంగ కల్యాణ మండపంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా కృషి చేయాలని, బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. వైసీపీ యువనేత ప్రణయ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని కొర్రకోడు గ్రామమునందు మంగళవారం దానిష్ ముస్లిం సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి బోర్ ఏర్పాటు చేశారు. గ్రామస్తులు దానిష్ సంస్థకు, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవలేమని అక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు, ప్రజా వ్యతిరేకతను మూటకట్టకున్న రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరుగుతున్న పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవలేమని తెలిసి అక్రమాలకు పాల్పడుతోందని అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపక్షం ప్రజాస్వామ్యానికి పూర్తిగా పాతరేసిందని, గెలుపే లక్ష్యంగా అడ్డదారులు తొక్కుతూ ప్రభుత్వ అధికారులును వినియోగించుకొని ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తుందని ఆరోపించారు. పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు మద్దతుగా ఆర్జెడి ప్రతాపరెడ్డి సభలు సమావేశాలను, విందులను ఏర్పాటు చేసి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విసి ప్రసాద్ రెడ్డి కూడా ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని, వీరిని విధుల నుంచి తప్పించాలని, ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాసనసభలో 175 స్థానాలు శాసన మండలి లో ఉన్న 58 స్థానాలను కూడా తమ పార్టీ అభ్యర్థులే గెలవాలని లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగులను వాడుకొని అవినీతి, అక్రమాలకు తెర లేపారని ఆరోపించారు. పశ్చిమ రాయలసీమ కి సంబంధించి పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను గెలిపిస్తే హిందూపురం పార్లమెంటు స్థానాన్ని కేటాయిస్తానని ఆర్ జె డి ప్రతాపరెడ్డికి సీఎం హామీ ఇచ్చారని అందుకే ఆర్జెడి ప్రభుత్వ అధికారిగా కాకుండా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన విద్యార్థి సంఘాలపై ఆయనే అక్రమ కేసులు కూడా నమోదు చేయిస్తున్నాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఉద్యోగులను నిరుద్యోగులను నిలువునా మోసం చేసిందని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు ఓటమి తప్పదని తెలిసి ప్రభుత్వం గెలుపు కోసం బరితెగిస్తుందన్నారు. తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని పెండింగ్ డీఏలను మంజూరు చేస్తామని, వీటితోపాటు ఉద్యోగులకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన రావాల్సిన

జీతాలు సక్రమంగా అందడం లేదని వీటితో పాటు అనేక కారణాలతో ఉద్యోగులు పట్టబద్రులు, నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసే కి సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల కమిషన్ కూడా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు.ప్రజల పక్షాన పోరాడే వారిని మేధావులు, ఉపాధ్యాయులు గెలిపించాలి.... పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యల పైన కార్మికులు ఉద్యోగుల నిరుద్యోగుల హక్కుల పైన పోరాటాలను నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును, ఉద్యోగులు, మేధావులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, ఏఐటియుసి నాయకులు చెన్నారాయుడు, జిల్లా మహిళా సంఘం నాయకురాలు పార్వతీ ప్రసాద్, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, విడపనకల్లు కార్యదర్శి రమేష్ కూడేరు సిపిఐ పార్టీ మండల నాయకులు రమణ, పార్టీ నాయకులు మల్లేష్,నాగరాజు, రాజు, విద్యార్థి సంఘం నాయకుడు చిరు, మహిళా సంఘం నాయకురాలు వన్నూరమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 2న చలో విజయవాడ

విశాలాంధ్ర-ఉరవకొండ: గృహ నిర్మాణ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ మార్చి 2న సిపిఐ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండ లోని సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకంలో భాగంగా జగనన్న కాలనీలో లబ్ధిదారులకు నిర్మిస్తున్న ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సాయం సరిపోవడం లేదని దానిని 5 లక్షల రూపాయలకు పెంచాలని జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని టీడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ తాలూకా సిపిఐ పార్టీ కార్యదర్శి మల్లికార్జున సహాయ కార్యదర్శి మనోహర్, పార్టీ నాయకులు చెన్నా రాయుడు, తలారి మల్లికార్జున సుల్తాన్, రమేష్, పార్వతీ ప్రసాద్ ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో లబ్ధిదారులకు మంజూరు చేసిన పట్టాలకు స్థలాలు చూపాలని మంగళవారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయం ముందు టీడీపీ నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలు కోర్టు కేసుల వల్ల పెండింగ్లో 566 మంది లబ్ధిదారులు మిగిలారని కోర్టు కేసులు పరిష్కరించిన తర్వాత పట్టా పొందిన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని వైసీపీ నాయకులు హామీ పత్రాలను ఇవ్వడం జరిగిందని. అయితే ప్రస్తుతం పట్టణంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు566 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా వారికి నచ్చిన వారికి ఆ పార్టీ వారికి మాత్రమే పట్టణంలో మిగిలిన ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నారని దీనివల్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని వారు ఆరోపించారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పై మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు లేనిపోని ఆరోపణలు చేస్తూ మాట్లాడుతున్నాడని, వీటన్నింటిని మానుకొని జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలను గురించి మాట్లాడాలని రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పబ్లిసిటి కోసం పుష్కరాల్లో 30మందిని పొట్టనపెట్టుకున్న విషయం ప్రజలకు తెలుసన్నారు. లోకేష్ పాదయాత్ర చేసే సమయంలో మొదటి రోజే గుప్పంలో తారకరత్నా గుండెపోటుతో కుప్పకూలిపోయాడని, ఆయన్ను ఆసుపత్రికి తీసుకు పోకుండా వ్యవహరించి ఆయన ప్రాణాలు పోవడానికి కారకులు మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రకు చెడ్డపేరు వస్తుందన్న నేపంతో తారక రత్నాను 23రోజులు ఆసుపత్రిలో ఉంచారని, శివరాత్రి రోజున మృతి చెందినట్లు నిర్ధారించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాలవ శ్రీనివాసులు వైసిపి ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు జరగలేదని ఆరోపిస్తున్నారని, తెలుగుదేశం

ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు జరిగాయో, వైకాపాలో ఏ మేరకు సంక్షేమ పథకాలు జరిగాయో నిరూపించడానికి గడప గడపకు వెళ్లి మేము సిద్దంగా ఉన్నామన్నారు. కాలవ శ్రీనివాసులు నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, మా నాయకుని పైన కానీ, ప్రభుత్వం పై కానీ ఇష్టాను సారంగా మాట్లాడితే సహించేది లేదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగాడి జగదీష్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, కరడి మల్లికార్జున, సింగాడి మంజునాథ్, శివారెడ్డి, గౌవిసిద్ధ, శంకరప్ప, ఖాసీంపీరా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాలకు గుర్తింపు తప్పనిసరి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ ప్రతి కళాశాలకు నేషనల్ అసెస్మెంట్ , అక్రిడేషన్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి చేస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య జింకరంగా జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం పరిపాలన భవనంలోని సెమినార్ హాల్లో ఎన్ఏఏ అడ్వజరీ కమిటీ తో ఆన్ లైన్ లో ఐ క్యూ ఏ సి డైరెక్టర్ కార్యాలయంలో అనంతపురం, పులివెందుల , కలకిరి ఇంజినీరింగ్ కళాశాలల వైస్ ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులతో ఉపకులపతి సమీక్షించారు.ఎన్ఏఏ గుర్తింపు విశ్వవిద్యాలయ ప్రగతి ప్రమాణాలు మెరుగుకు కొలమానంగా మార్గ దర్శకం ఇస్తుందన్నారు, బోధన, పరిశోధన, సృజనాత్మక ,నైపుణ్యాలు, నవ్య ఆవిష్కరణలు మొదలగు అంశాలపై దృష్టి సాధించాలన్నారు.

విగ్రహ ప్రతిష్టకు విరాళం

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: మహర్షి వాల్మీకి నూతన విగ్రహ ప్రతిష్టాపనకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం వితరణ చేశారు. మంగళవారం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు వారి స్వగృహంలో బొమ్మనహాళ్ మండలం కురవల్లి గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు ఆయనను కలుసుకొని మార్చి 4 వ తేదీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన విషయం వివరించడంతో విరాళం ఇచ్చేందుకు ఆయన సుముకత వ్యక్తం చేశారు. ఆ సంక్షేమ సేవా సమితి యువత హరీష్ కుమార్ తదితరులతో కలిసి రూ.10,100 లు విరాళం ఇచ్చి ఎలాంటి పొరపొచ్చులు లేకుండా ఐకమత్యంతో మహర్షి వాల్మీకి వారి నూతన విగ్రహ ప్రతిష్టాపన దిగ్విజయంగా నిర్వహించాలని, విరాళ మందుకున్న వాల్మీకి సోదరులకు ఆయన సూచించారు. సెక్రెటరీ ఎన్‌టి. సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మాల్కన్న, వాల్మీకి యూత్ లీడర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని ప్రశ్నిస్తే దాడులా ?

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి చేస్తారని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్బంగా ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ టిడిపి నేతలపై దాడులు చేస్తూ అక్రమ అరెస్టులు బనాయిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయం దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, టిడిపి నాయకులు తలారి మస్తానప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప,మాజి ఎంపీపీలు అడ్వకేట్ ప్రతాప్ నాయుడు,రాయల్ రామయ్య,హనుమంతు,జింకల జగన్నాథ్ పాల్గొన్నారు.

ఆర్జేడీ ప్రతాప్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ,పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నాడని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఆర్జెడి ప్రతాప్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని మంగళ వారం రాప్తాడు సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో రాజ్యంగ బద్ధంగా విధులు నిర్వహించాల్సిన విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి ఓ ప్రైవేటు స్థలంలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో మద్యం పార్టీలు చేశాడని మండిపడ్డారు. సాక్ష్యాధారాలతో ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి నిర్వాకం సోషియల్ మీడియాలో వైరలవుతున్నా ఎన్నికల కమిషన్, పోలీస్ ఉన్నతధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు.తప్పు చేసిన వారిని వదిలిపెట్టి ఇదేమిటని ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులనుపై కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఆర్జెడి ప్రతాప్ రెడ్డి,జిల్లాలోని ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు,అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులతో మందు విందు రాజకీయాలు చేయడంపై ఎన్నికల కమిషన్ స్పందించాలని డిమాండ్ చేశారు. విందు రాజకీయాలను సాక్ష్యాధారాలతో నిరూపించిన విద్యార్థి సంఘాల నాయకులను పీకల దాకా మద్యం సేవించిన

ఆర్జెడి ప్రతాప్ రెడ్డి నానా దుభాషలాడి తన దిగజారుడు తనాన్ని నిరూపించుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘాల నాయకులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తక్షణమే ఆర్జెడి ప్రతాప్ రెడ్డి, మందు పార్టీలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ పుల్లారెడ్డి తోపాటు అతని అనుచరుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యాన్ని మంటగలిపిన ఆర్జెడీ ప్రతాప్ రెడ్డి పై రాప్తాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పోలీస్ అధికారులు పట్టించుకోలేదని ఏకరువు పెట్టారు.

వెండి ఆభరణాలు బహుకరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని పెన్నహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన కె. విజయలక్ష్మి , శ్రీధర్ రావు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నరసింహ స్వామికి రూ.1.52 లక్షల రూపాయలు విలువ గల వస్తువులను బహుకరించినట్లు ఆలయ ఈవో కె విజయ్ కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2 కేజీలు 627 గ్రాముల 0.58 మి. గ్రా వెండి వస్తువులు (17 బాగాలు) కిరీటములు -3, వక్షస్థలాలు -3, హస్తాలు -6, శంకు చక్రాలు -2, పాదస్థిరాలు -3, ఉత్సవ విగ్రహముల అలంకరణ నిమిత్తం బహుకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఏ ఎస్ ద్వారకనాథ చార్యులు, ఎం బాలాజీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిరవ్రహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తాలూకా అధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ నాయకులు నరసింహులు, తిప్పే స్వామి, ఏఐఎస్ఎఫ్ ఆంజి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతి దూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎణ్ణేరంగనాథేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా స్థాయి రాతి దూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. రాతి దూలం లాగుడు పోటీలకు 8 జతలు వృషభలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పోటీలను ప్రారంభించారు. విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామానికి చెందిన భీమ లింగప్ప గారి శేఖర్ వృషబాలు 3,750 అడుగులు లాగి మొదటి బహుమతి 20,000 రూపాయలు గెలుచుకోగా, రెండో బహుమతి ఆత్మకూరు గ్రామానికి చెందిన రంగారెడ్డి వృషభలు 3,707 అడుగులులాగి 15,000 రూపాయలు గెలుచుకోగా, మూడవ బహుమతి పెంచల పాడు గ్రామానికి చెందిన రాకెట్ల భీమ లింగప్ప వృషభాలు 3,500 అడుగులు లాగి మూడో బహుమతి పదివేల రూపాయలు గెలుచుకున్నాయి. మొదటి మూడవ బహుమతుల దాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సాగునీటి సంఘ అధ్యక్షులు పి. వన్నూరు స్వామి గౌడ్, రెండో బహుమతి దాతలు ఎస్ జి వన్నూరు స్వామి పెద్ద సుంకన్న వారి ఆర్థిక సాయంతో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు చేతులమీదుగా గెలుపొందిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, హనుమంత రెడ్డి, కాంతారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి తిమ్మరాజు, కొత్తపల్లి మహేంద్ర, పయ్యావుల మోహన్, ధనంజయ, దర్గా హెూన్నూర్ మాజీ సర్పంచ్ కేశప్ప, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, బంగి లోకేష్, సొంటి వన్నెస్, మహాదేవా, సొంటి వన్నూరు స్వామి, చెవులు వన్నూరు స్వామి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రఘు కిశోర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ప్రముఖ జర్నలిస్టు రఘుకిశోర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే.ఈ నేపద్యంలో మంగళ వారం ఎపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సంతాప సభ నిర్వహించారు.ముందుగా రఘు కిషోర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు.విశ్వనాథ్, ఆజాద్, మార్కెండేయులు, ప్రభాకర్ నాయుడు, భోగేశ్వర్ రెడ్డి,రామాంజనేయులు జర్నలిస్టు రఘుకిషోర్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టు రఘుకిశోర్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పలువురి ప్రశంసలు అందుకున్నారన్నారు. కిశోర్ జర్నలిస్టుగానే కాకుండ తనకున్న కళా నైపుణ్యంతో ప్రజా సమస్యలను చిత్రీకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేవారన్నారు. రఘు కిశోర్ విద్యార్థి దశలో సమకాలికుడు వికె రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మార్పు రావాలంటే జర్నలిజం పాత్ర ముఖ్యమన్నారు. అలాంటి వృత్తికి తన మిత్రుడు వన్నె తెచ్చాడని కొనియాడారు.రఘు కిశోర్ జర్నలిస్టు గానే కాకుండా మానవతావాదిగా గుర్తింపు పొందాడన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె. పి. కుమార్, రసూల్, సనప రామకృష్ణ, ప్రవీన్, చౌడప్ప, ప్రసాద్,ప్రదీప్ కుమార్ రెడ్డి, బాలకృష్ణ ముదిరాజ్, శివయ్య,వైసీపీ నాయకులు కె. వి. రమణ , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో మంగళవారం శాంతారామ్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ వై. శివరా మిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ప్రారంభించారు. జడ్పిటిసి సభ్యులు తేజేశ్వరి, కురుబ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు వసకేరి రమేష్ బాబు, ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమని ఎమ్మెల్సీ మరియు మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వసికేరి రమేష్ బాబు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో గుండె, కంటి ఆపరేషన్లు మరియు మోకాలు, భుజము, మెడకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్లకు ఎంపిక అయిన వారిని కూడా గుర్తించడం జరిగిందని వారందరికీ కూడా ఆపరేషన్ కూడా చేయించడం జరుగుతుందని తెలి పారు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు వారు తెలిపారు. 15వ వార్డు సభ్యులు మల్లికార్జున, గ్రామ సర్పంచ్ మోనాలిసా, మండల వైసిపి నాయకులు హనుమంత్ రెడ్డి,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 22, ఫిబ్రవరి 2023

2న చలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం: సిపిఐ పట్టణ సమితి సమావేశం మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, జగనన్న ఇంటి లబ్ధిదారులకు 180,000 నుండి 5 లక్షలకు పెంచాలని, టీడ్కో ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. జగనన్న లేఔట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వమే ఇండ్లను కట్టిస్తామని చెప్పి, ప్రస్తుతం చేతులెత్తేసిందని, కనీసం 5లక్షల పరిహారం చెల్లించాలని, మార్చి 2 చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయుసి తాలూకా కార్యదర్శి బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు వెంకటేష్ , ఏఐటీయుసి పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు జేబీవుల, ఆటో యూనియన్ అధ్యక్షులు జమీర్, ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎమ్మెల్సీ ఎన్నికలలో తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల రిసెప్షన్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టరు పరిశీలించారు. కలెక్టరు వెంట జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, ఆర్డిఓ భాగ్య రేఖ పాల్గొన్నారు. పట్టణంలోని చిన్నపల్లి, ఎనుముల పల్లి ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఆయా లైటింగ్ ఇతర ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏ చిన్న పొరపాటు జరగకూడదని అధికారులను ఆదేశించి పలు సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో గ్రాడ్యుయేట్ కు 43000 మంది ఓటర్లు ఉపాధ్యాయులకు 3200 ఓటర్లు ఉన్నారన్నారు. 86 కూలింగ్ స్టేషనులను జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.11 రూట్లను గుర్తించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ వివరించారు. సంబంధిత అధికారులకు తగిన సూచన ఇచ్చామని తెలిపారు.ఎన్నికలను బాధ్యతాయుతంగా నిర్వహించాలి - డిఆర్ఓ కొండయ్య.... జిల్లాలో ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్, రూట్ ఆఫీసర్లు సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ అంశాలపై తగు సూచనలు సలహాలు తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఎన్నికల

కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. రూట్ ఆఫీసర్లు పిఓలు, ఏపిఓలు సమన్వయంతో పని చేయాలన్నారు.సెక్టార్ అధికారులు ముందుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన సౌకర్యాలు గుర్తించి వాటిని పూర్తి చేయాలన్నారు.ఇదివరకే ఎన్నికల విధులలో పాల్గొన్న అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. 24 లోగా నివేదిక తనకు సమర్పించాలన్నారు. మార్చి 12 లోగా ఎన్నికల సామాగ్రిని తరలించేందుకు వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. బ్యాలెట్ల బాక్సులను పుట్టపర్తి ప్రధాన కేంద్రం నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సెక్టార్ అధికారులు పి ఓ లకు ఏపీఓలకు అందుబాటులో ఉంటూ మార్చి 13న జరిగే ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారు మైముద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా కలెక్టరు

బసంత్ కుమార్ మంగళవారం చోలే మరి సచివాలయం రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రం ఆకస్మికత నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాల రికార్డులు,హాజరు,రైతు భరోసా కేంద్రంలో ఎరువులు స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం భవనాల నిర్మాణాల నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ సమస్యలపై కార్యాలయాలకు వచ్చిన వెంటనే పరిష్కారం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అనంతచారి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఎస్సై నాగ స్వామి,సచివాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రంపై డ్రగ్స్ అధికారులు దాడి

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వం నుండి ఎలాంటి

అనుమతులు లేకుండా గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తున్న ప్రాంతాన్ని మంగళవారం హిందూపురం డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న వెంకటేశ్వర్ రెడ్డి అమర్నాథ్ రెడ్డిల తో కలిసి ఆకస్మికంగా దాడి చేసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతి లేకుండా మందులను విక్రయిస్తున్నాడన్న సమాచారంతో ప్రథమ చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేసి సీజ్ చేశామన్నారు వారి వద్ద ఉన్న దాదాపు 35 వేల రూ.విలువ గల మందులను స్వాధీనం పరుచుకున్నామని తెలిపారు .నాలుగు సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందిస్తున్న కే.ఎం తిప్పేస్వామి పై కేసు నమోదు చేసి స్థానిక వీఆర్వో వైకుంఠప్ప సమక్షంలో చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసి పంచనామా నిర్వహించారన్నారు.

లోవోల్టేజ్ సమస్య పరిష్కానికి చర్యలు

విశాలాంధ్ర - అగళి : మధుడి సబ్ స్టేషన్ పరిధిలోని రైతులకు లో వోల్టేజ్

సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి చర్యలు చేపట్టినట్లు ఏఈ శ్రీనివాస్ బాబు తెలిపారు. ఈనెల 18 న మధూడి సబ్ స్టేషన్ ముందు రైతులు లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని ధర్నా చేయడంతో వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఈఈ భూపతి ఆదేశాల మేరకు డై ఈఈ మడకశిర ప్రసాద్ యుద్ధ ప్రాతిపదికన మదూడి సబ్ స్టేషన్ నందు మాధుడీ ఫీడర్ ఓవర్ లోడ్ కారణంగా ట్రిప్ అవుతున్నందున ఎచ్‌డి ఎన్ హళ్లి సబ్ స్టేషన్ లో గల పి.బ్యాడిగేరా ఫీడర్ కు కొంత లైన్ ఏర్పాటు చేసి లోడును కలపడం జరిగిందన్నారు మాధుడీ ఫీడర్ , రైతులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

చెరువులో చేపల పెంపకానికి వేలం పాట

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని ఇనగలూరు గ్రామ చెరువు లో చేపల పెంపకానికి 2022-23 వ సంవత్సరానికి రేపు (గురువారము) ఉదయం 11 గంటలకు ఇనగలూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఫణిరాజ్ తెలిపారు. వేలంపాట సర్పంచ్ మండల విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలం పాట పాడే వారు 5,000 రూపాయలు ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనాలన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మున్నవర్ భాష మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి తలుపుల మండలం అధికారులు తాహసిల్దారు క్రాంతి కుమార్, ఎస్సై ముక్బుల్ భాష, బ్యాంక్ మేజర్, పంచాయతీ సెక్రెటరీ రాఘవరెడ్డి, తలుపుల ప్రజలు స్పందించి 56మంది రక్తదానం ఇచ్చి ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అదే విధంగా తలుపులకు చెందిన ఆర్యవైశ్య సంఘం వాసవి వారు సహాయ సహకారాలు అందించినందుకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మాబుసాబ్, ప్రభాకర్, నాగభూషణం, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: కదిరి మున్సిపాలిటీ కుటాగుళ్లలో వాల్మీకి మహర్షి విగ్రహానికి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిన్నటి దినం ప్రకటించిన శాసనమండలి అభ్యర్థుల జాబితాలో 18 స్థానాలకు గాను 14 స్థానాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాల వారికి కేటాయించి, అందులో జిల్లా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మంగమ్మను శాసన మండలి అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా వాల్మీకి మహర్షికి నివాళి అర్పించామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం పై దాడులు అమానుషం

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ విలేకరులతో మాట్లాడుతూ సోమవారం సాయంత్రం గన్నవరం టిడిపి కార్యాలయం పై వైసీపీ రౌడీ మూకల దాడి దుర్మార్గం.శాసన మండలి వ్యవస్థనే రద్దు చేయాలనుకున్న వ్యక్తి ఈ జగన్మోహన్ రెడ్డి మరి ఏ విదంగా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తాడు,బీసీ నేతలే లక్ష్యంగా జగన్ దాడులు చేస్తున్నారు. ఒకవైపు బీసీలకు పదవులు ఇచ్చామని చెప్పుకుంటూ మరోవైపు బీసీ నాయకులపై దాడు లకు తెగబడుతున్నారు. . మాధవ నాయుడు, శ్రీరాములు, సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, త్రివేంద్ర నాయుడు, అరుణ్ కుమార్ రెడ్డి,బాబుల్ రెడ్డి,వాసుదేవరెడ్డి,దాదు,అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుట్టపర్తి : గన్నవరం లో టిడిపి కార్యాలయం పై వల్లభనేని వంశీ అనుచరులు దాడి చేయడం అమానుషమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపిని రాజకీ యంగా ఎదుర్కొనలేక దాడులకు పూనుకోవడం తిరిగి పంద చర్య అని విమర్శించారు. చంద్రబాబు పర్యటనలకు, లోకేష్ పాదయా త్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి వైసిపి నాయకుల్లో దడ మొదలైందని దీంతో రాష్ట్రంలో దాడులకు అరాచకా లకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. టిడిపినాయకులపై కార్యాలయాలపై దాడులకు



తగబడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం దాడులు చేయించడం ఎక్కువైందని, త్వరలోనే ప్రజలు వైసిపి నాయకులకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: గన్నవరం టిడిపి కార్యాలయం పై తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ అల్లరి రౌడీ మూకల దాడి పిరికిపంద చర్య అని టిడిపి నాయకులు కమతం కాటమయ్య,పురుషోత్తం గౌడ్, నాగూరు హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూఓటమి భయంతోనే వైసిపి రౌడీ మూకల దాడులు చేశారని,రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా ?అనే అనుమానం కలుగుతోందన్నారు.రాష్ట్రంలో అరాచక, విధ్వంసకర పాలన, కొనసాగుతోందని, తీవ్రస్థాయిలో వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా సోమవారం గన్నవరం నియోజకవర్గంలో , వైసిపి అల్లరి మూకలు జరిపిన దుశ్చర్య సంఘటనలపై తీవ్రంగా స్పందించారు. అనంతు, సాహెబ్బి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మారుతి స్వామి, వల్లపు రవీంద్ర, చింతపులుసు పెద్దన్న, రాళ్లపల్లి షరీఫ్, చిత్రా రామ్మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి సొంత గ్రామానికి చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని జిహెచ్ విజయశ్రీ పిలుపునిచ్చారు. గోరంట్ల మండలం లోని కొండాపురం గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలకు జిహెచ్ విజయ,మాజీ డిజిపి అరవిందరావు సోదరుడు నాగరాజు రావు ఇరువురు సరస్వతి,వినాయకుని విగ్రహాలు మరియు పూజా సామాగ్రి అందజేశారు. అనంతరం జిహెచ్ విజయశ్రీ కి చదువు నేర్పిన గురువు రిటైర్డ్ ఉపాధ్యాయుడు మహమ్మద్ అలీకి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. జిహెచ్ విజయశ్రీ గురుభక్తి చాటుకున్నారు. అనంతరం గ్రామంలోని తోలుబొమ్మలాట కళాకారులు గోవిందప్ప రత్నమ్మలకు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి దంపతులకు , ఉపాధ్యాయ బృందానికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు. జిహెచ్ విజయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మన గ్రామానికి మన రాష్ట్రానికి దేశానికి ఉపయోగ పడేలా ఎదగాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులను గురువులను

గౌరవించాలని మన పుట్టిన గ్రామానికి మన వంతు సహాయంగా ఏదో ఒకటి చేయాలని ఆమె తెలిపారు. అందులో భాగంగా మా గ్రామంలో ఉన్న పాఠశాల లో ఉన్న విద్యార్థుల కోసం సరస్వతి మరియు వినాయకుని విగ్రహం అందజేస్తున్నామని తెలిపారు. సర్పంచ్ అనిత వెంకటరమణ, ఎంపీటీసీ సునంద జయ చంద్రారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరమణమ్మ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మహమ్మద్ అలీ, పంచాయతీ సెక్రెటరీ శంకర, సచివాలయ సెక్రటరీ రాజశేఖర్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వెంకటరమణ ప్ప గృహ సారథి లక్ష్మీ నరసప్ప చలపతి చలపతి గృహ సారథి హైదరవలి పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న ఆర్పిఎఫ్ పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఓ రైలులో అఖిలతోపాటు కుటుంబ సభ్యులు పోగొట్టుకున్న వస్తువులను, బంగారమును, లాప్టాప్ ను రైల్లో మరచిపోయి, వచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మవరం ఆర్ పి ఎఫ్ పోలీసులు చేదించి కుటుంబ సభ్యులకు అందజేసి నిజాయితీని నిరూపించుకున్నారు. తదుపరి ఆర్పిఎఫ్ సీఐ బోయ కుమార్ మంగళవారం మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున 5గంటల 40 నిమిషాలకు కాచిగూడ నుంచి బెంగళూరుకు వెళుతున్నటువంటి రైలులో అఖిల కుటుంబ సభ్యులతో పాటు అనంతపురం వరకు ప్రయాణించిందనీ, అనంతపురం స్టేషన్ చేరుకోగానే వారి వస్తువులతో పాటు ఇంటికి వెళ్లారని తెలిపారు. ఇంట్లో తన వస్తువులలో ఒకటైన బ్యాగును మరిచిపోయానని తెలుసుకొని ఆ సమాచారాన్ని ఆర్పిఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ 139 కు ఫోన్ చేసి ఫిర్యాదును అందజేశారు అని తెలిపారు. ఆ ఫిర్యాదులో తన బ్యాగు కాచిగూడ- యలహంక రైలులో మిస్ అయ్యిందని తెలపడం జరిగిందన్నారు. ఈ సమాచారాన్ని ఆర్పిఎఫ్ సెక్యూరిటీ కంట్రోల్ వారు ధర్మవరం ఆర్పిఎఫ్ వారికి వెనువెంటనే సమాచారాన్ని అందజేశారు. అక్కడే విధులలో ఉన్న ఇన్స్పెక్టర్ తక్షణమే స్పందించి,రైల్వే విధులు

నిర్వర్తిస్తున్నటువంటి ట్రైన్ ఎస్కార్ట్ స్టాఫ్‌ను అలర్ట్ చేసి వెతికించడం జరిగిందన్నారు. ట్రైన్ ఎస్కార్ట్ స్టాఫ్ వారికి ఎస్-6 కోచ్ లో ఆ బ్యాగు దొరకడం జరిగిందన్నారు. అనంతరం సమాచారాన్ని సెక్యూరిటీ కంట్రోల్ కి తెలియజేయగా అఖిలతోపాటు కుటుంబ సభ్యులు మంగళవారం ధర్మవరం ఆర్పిఎఫ్ కార్యాలయానికి చేరుకొని సీఐ సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశా మన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో ఆ బ్యాగును తెరిచి చూడగా అందులో తన పెళ్లి నిమిత్తం తెచ్చినటువంటి 12 తులాల బంగారం, 10 తులాల వెండి, ఒక లాప్టాప్ ఉందని వారు తెలిపారు. మొత్తం ఆ వస్తువుల యొక్కవిలువ 7లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

పెండింగ్ కేసులను త్వరితిగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పోలీస్ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితిగతిన పరిష్కరించాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తచెరువు లోనే పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న వివిధ క్రైమ్ కేసుల వివరాలను సీఐని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలను, లాకప్ గదిని,కంప్యూటర్ గదిని తనకి నిర్వహించాడు. స్టేషన్ పరిధిలో అక్రమాలపై నిఘా పెంచాలని, చోరీ కేసులపై రికవరీ శాతం పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా గౌరవించాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని సూచించారు.పోలీస్ శాఖ సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఎవరైనా విధులలో బాధ్యత రహితంగా ప్రవర్తించినట్టు అయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. పుట్టపర్తి డిఎస్పి యశ్వంత్, సిఐ జయనాయక్, ఎస్సై లింగన్న మరియు పోలీసులు పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-నల్లచెరువురూరల్: మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి సమీపం లో గల రైల్వే పట్టాలపై యువకుడు మృతదేహం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.మృతుని వివరాలు తెలియాల్సి వుంది.

మృతుల కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని యర్రవంకపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన మీసాల రమణయ్య, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రోడ్ ప్రమాదం లో, అనారోగ్యంతో మృతి చెందిన ముస్తఫా,మోదీన్ భాషా,నరశింహులు కుటుంబాలను మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అండగా ఉండి అన్ని విధాలా ఆదుకుందోని తెలిపారు. ఆర్థిక సహాయం అందజేశారు.మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సర్పంచ్ రజినీకాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థికి వేయండి

విశాలాంధ్ర - అగళి : మార్చి 13న జరగనున్న పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ను బీజేపీ అభ్యర్థి నాగరూరు రాఘవేంద్ర కు వేయాలని కోరుతూ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. మడకశిర పట్టణంలోని ప్రగతి జూనియర్, డిగ్రీ కళాశాల వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్, సాయి అక్షర జూనియర్ కాలేజ్, ప్రభుత్వ ఎస్‌వైటిఆర్ డిగ్రీ కాలేజ్, మాత ఇంగ్లీష్ మీడియంఉన్నత పాఠశాలలో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ ఇన్చార్జ్ దొడ్డ రంగగౌడ్, టీచర్ సెల్ జిల్లా కో కన్వీనర్ పి లక్ష్మీనారాయణ, పట్టణ కోశాధికారి కేఆర్వి గుప్తా,మండల అధ్యక్షులు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పేన్నప్ప, ఓబీసీ మోర్చా టీ నారాయణప్ప,ఎస్. సిమోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, చీపిలేటినారాయణప్ప,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ భాష మాతృభాష

విశాలాంధ్ర-బుక్కపట్నం: అమ్మ భాష మాతృభాష అని మనిషి తమ భావాలను వ్యక్తపరిచే సాధనం మాతృ భాష అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. అంతర్జా

తీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని సత్య సాయి డిగ్రీ కళాశాల నందు మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనిషి భావాలను మాటల రూపంలో వ్యక్తం చేయగలుగుతారని, అర్థవంతమైన ధ్వనుల సముదాయమే భాష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్, ఆదినారాయణ, ఓబయ్య, చంద్రమోహన్ ,వెంకట కృష్ణయ్య, రాజశేఖర్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల

అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోతుల నాగరాజులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో ప్రచార కార్యక్రమాన్ని వారు నిర్వహించడం జరిగింది. కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజుల యొక్క వివరాలను తెలియజేసి, అందరికీ న్యాయం జరిగే విధంగా వారు చిత్తశుద్ధితో పనిచేస్తారని, అర్హులైన వారికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వారు కోరారు. అధ్యాపక, ఉపాధ్యాయ, ఉద్యమ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, వీరు ఇరువురును ఎమ్మెల్సీగా గెలిపించుకొని, వారి సేవలను కొనసాగిస్తామని వారు పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, నాయకులు మేడాపురం అభి, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు జయశంకర్, రవితోపాటు మురళి పాల్గొన్నారు.

సంస్కృతీ సంరక్షణ మాతృభాషతోనే సుసాధ్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సంస్కృతి సాంప్రదాయాల సంరక్షణ కేవలం

మాతృభాషతోనే సాధ్యమని వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు విభాగం షమీవుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.జీవన్ కుమార్ అధ్యక్షత వహించి అనంతరం. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ మాతృభాషని పరిరక్షించుకున్నప్పుడే మన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడబడతాయని, మన మాతృభాష మన జీవన విధానానికి మూలాధారం అని పేర్కొన్నారు. మాతృభాషను కాపాడుకొంటూ తక్కిన భాషల్ని నేర్చుకోవడం ద్వారా శాస్త్రీయదృక్పథం పెంపొందుతుందన్నారు. యం. రాబియాబేగం, డా. ఎస్. చిట్టెమ్మ, డా. ఎన్. షమీఉల్లా, ఎస్.పావని, డా. బి. గోపాల్ నాయక్, ఎ. కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి, యం. పుష్పావతి, జి.గౌతమి, టీ. రాంమోహన్రెడ్డి, కె.వై. స్వామి,అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణ సమీపంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం వద్ద సేవాభారతి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న మాధవ గురుకులంలో ఉన్న పేద విద్యార్థులకు హరీష్ స్కూల్స్ వారి మానసాధార ట్రస్ట్ వ్యవస్థాపకులు యం.యస్. ప్రశాంత్, ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ చేతులమీదుగా దాదాపు రూ. 50 వేలు విలువగల పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరీష్ స్కూల్స్ వ్యవస్థాపకురాలు పద్మా శ్రీనివాస్, కరస్పాండెంట్ శ్రీనివాస్, స్పేస్ కళాశాల ప్రిన్సిపాల్ సరిత ప్రశాంత్ ల జ్ఞాపకార్థం మానసాధార ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎర్రగుంటలో గల ఎల్సికేపురంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఉత్సవ ,బోనాల వేడుకలు 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు అనగా నాలుగు రోజులు పాటు ఎల్ సి కె పురం ప్రజలు, గ్రామ పెద్దలు, భక్తాదులు, దాతల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 4వ రోజు సోమవారం పెద్దమ్మ తల్లికి పూజారి పెద్దన్న దాతలు, భక్తాదులు, పెద్దలు ఇచ్చిన వివిధ పూలను అలంకరిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ప్రత్యేక అలంకరణతో పెద్దమ్మ తల్లి భక్తాదులకు దర్శనమిచ్చారు. ఉరుముల వాయిద్యాలు నడుమ, ప్రజలు తమ భక్తిని చాటుకున్నారు. తదుపరి చివరి రోజు మంగళవారం జ్యోతి బోనాలు వేడుకల్లో భాగంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకు వందలాదిమంది తల పైన బోనాలు పెట్టుకుని పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. గుడి ఆవరణాన్ని విద్యుత్ దీపాలంకరణ లాంటివి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పూజారి పెద్దన్న మాట్లాడుతూ ఈ ఉత్సవ బోనాల వేడుకలు నాలుగు రోజులు పాటు అత్యంత వైభవంగా విజయవంతంగా సహకరించిన వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలిపారు. 13 సంవత్సరాల తర్వాత అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహణ పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు, ఎల్ సి కె పురం ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: రాబోవు మూడేళ్లలో మరింత అభివృద్ధి చేసి కిరికె ర పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని , ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ప్రత్యేక శ్రద్ధతో గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కిరికెర గ్రామపంచాయతీ సర్పంచ్ వై. ఎన్ .భాగ్యమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం హిందూపురం రూరల్ కిరికెర సచివాలయంలోవార్డ్ మెంబర్లు సమక్షంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వార్డ్‌మెంబర్లు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

తారకరత్న మృతికి నివాళి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సినీ నటుడు నందమూరి తారకరత్న మృతి సినీ లోకానికి తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అంజి, వెంకీ, నవకుమార్, రమేష్, ముత్యాలు ,తుకారాం, వేణు, రామకృష్ణ, రామచంద్ర లు నివాళులు అర్పించారు.తారకరత్న అతి చిన్న వయసులో అకాల మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని బాధను మిగిల్చిందని తెలిపారు. తారకరత్న సినీ రంగానికి ఎన్నో సేవలు చేశారని, వారి ఆశయ సాధనాల కొరకు నేటి యువతీ యువకులు కృషి చేయాలని తెలిపారు.